క్లుప్తంగా

పోలింగ్ బూత్‌ల ఏర్పాట్ల ప్రతిపాదనలు పంపిస్తాం

నాగర్‌కర్నూల్: అదనపు పోలింగ్ బూతుల ఏర్పాట్ల ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ బదావత్ సంతోష్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డికి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి కలెక్టర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. 2026 ప్రీ రివిజన్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 1200ల కంటే ఎక్కువగా ఓటర్లు ఉన్న పోలింగ్ బూత్లను గుర్తిస్తామని తెలిపారు. అదనంగా ఏర్పాటు కానున్న పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రక్రియలను ప్రణాళికబద్ధంగా నిర్వర్తిస్తామన్నారు. సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శివను సత్కరించిన రాష్ట్ర గవర్నర్



కల్వకుర్తి రూరల్: ఇటీవలే జాతీయ యువజన అవార్డు అందుకున్న శివకుమార్‌ను సోమవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సత్కరించారు. హైదరాబాదులోని రాజ్ భవన్‌కు ఆహ్వానించి సత్కరించడంతోపాటు ఇప్పటివరకు ఆయన చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, రైతులకు అందిస్తున్న వ్యవసాయ సూచనలను తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, స్వామి వివేకానంద శివ బందం సభ్యుడు లక్ష్మీనరసింహ ఉన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ

కొల్లాపూర్/కోడేరు: కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు కోడేరులో ఉన్నత పాఠశాలలకు సోమవారం పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. పాఠశాలలు ప్రారంభమైన వెంటనే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందించాలని ఆయన సూచించారు. కొల్లాపూర్ ఎంఈఓ ఇమ్మానుయేల్, కోడేరు ఎంఈఓ భాస్కర్ శర్మ, సీఆర్‌పీలు ఉన్నారు.

ఎంపీడీఓకు సన్మానం

మన్ననూర్: అమ్రాబాద్ మండల అభివృద్ధి కార్యాలయంలో నూతనంగా విధులు స్వీకరించిన ఎంపీడీఓ మండల లింగయ్యను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యశ్వంత్, నాయకులు లింగం, జగన్, యశ్వంత్ పాల్గొన్నారు.

ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని శివాజీ చౌక్ లో సోమవారం హిందూ సామ్రాజ్య దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నరేడ్ల శేఖర్ రెడ్డి, చందు ముదిరాజ్, కొల్లూరు శ్రీధర్, నరేష్ గౌడ్, కుడుముల శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్, శ్రీను, దేవర్ల అంజి, మహేశ్వర్ రెడ్డి, మణికంఠ, చింటూ, వంశీ, నందకిషోర్ పాల్గొన్నారు.

సీపీఐ సభను విజయవంతం చేయండి

తెలకపల్లి: మండల కేంద్రంలో 10 నిర్వహించే సీపీఐ మండల మహాసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వెనెపల్లి రవీందర్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. మహాసభను శివగంగ ఫంక్షన్‌హాలులో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శంకర్‌గౌడ్, రాములు, అంజనేయులు, బాలయ్య, సుగుణమ్మ, బారతమ్మ, పాల్గొన్నారు.

సమస్యలపై నిరంతర పోరాటం

బిజినేపల్లి: పేదల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల చంద్రమోళి అన్నారు. సీపీఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నందివడ్డెమాన్‌లో శాఖ మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈర్ల చంద్రమోళి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దున్నే వానిదే భూమి అనే నినాదంతో ఎంతో మంది పేదలకు భూములు దక్కాయన్నారు. పార్టీ గ్రామ కమిటీని మండల కార్యదర్శి కృష్ణాజీ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉషమ్మ, తిరుపతమ్మ, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే వారికే గుర్తింపు

కల్వకుర్తి టౌన్: పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ప్రత్యేకంగా గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాలులో జిల్లా పార్టీ ఇన్‌చార్జ్ బెల్లయ్య నాయక్, రాజశేఖర్ రెడ్డిలతో కలిసి పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వన మహోత్సవానికి సన్నద్ధం



నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఆంజనేయులు

- 24 నర్సరీలలో మొక్కల పెంపకం
- లక్షా 50 వేల మొక్కలు నాటేందుకు ప్రణాళిక

తాడూరు: రాష్ట్రంలో అడవుల శాతం పెంచడంతో పాటు గ్రామాల్లో పచ్చదనం పెంపునకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వనమహోత్సవానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా గ్రామాల్లో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలు పెంచుతున్నారు. వానాకాలం ప్రారంభకావడంతో మొక్కలను నాటేందుకు అధికారుల సిద్ధం చేశారు. నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లోని నర్సరీలలో మొక్కలు ఏపుగా పెరిగాయి. వర్షాలు విస్తారంగా కురిసిన వెంటనే మొక్కలు నాటేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు రహదారులకు ఇరువైపులా, వనాలు, చెరువు గట్ల, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, పాఠశాలలు, వైద్య కేంద్రాలు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఒక్కో పంచాయతీలో 8 నుంచి 10వేల మొక్కలు

మండలంలో మొత్తం 3 లక్షలకు పైగా మొక్కలు నాటేందుకు నర్సరీలలో అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. 24 గ్రామ పంచాయతీలలో నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలు పెంచారు. ఒక్కో పంచాయతీ పరిధిలో 8 నుంచి 10వేల మొక్కలు నాటేందుకు సిద్ధం చేశారు. మొక్కల పెంపకం పనులను పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పర్యవేక్షించగా ఈజీఎస్ అధికారులతో పాటు ఎంపీడీఓ, ఏపీఓ సందర్శిస్తూ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ముందస్తుగా ముసురు వస్తుండడంతో ఆయా గ్రామాలలో మొక్కలు నాటేందుకు జూలై నెల అనువైన నెలగా గుర్తిస్తున్నారు. ఇంతవరకు గుర్తించిన స్థలాలలో మొక్కలు నాటేందుకు వీలుగా గుంతలు తీసే పనుల్లో నిమగ్నమయ్యారు. అధికారులు నర్సరీలను సందర్శిస్తూ నిర్వాహకులను పలు సూచనలు చేస్తున్నారు. వర్షాలు కురవగా మొక్కలు పంచేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

మొక్కల రకాలు

మండలంలోని ఆయా గ్రామాల్లోని పంచాయతీ ఏర్పాటు చేసిన నర్సరీలలో జామ, ఉసిరి, మామిడి, సీతాఫలం, మల్లే, గులాబీతో పాటు రోడ్ల సైడ్, గుల్మోరా, వంటి మొక్కలను పెంచుతున్నారు. ప్రతి ఇంటికి ఆరు మొక్కలను పంపిణీ చేసేందుకు అధికారులు ప్రణాళికలు చేస్తున్నారు.

ఏర్పాట్లు పూర్తి



త్వరలో నిర్వహించే వనమహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశాం. నర్సరీలలో మొక్కలు నాటేందుకు ప్రణాళికా రూపొందించాం. మొక్కలు ఎండిపోకుండా గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేసి నీటిని అందిస్తున్నాం. వర్షాలు విస్తారంగా కురిసిన వెంటనే మొక్కలు నాటుతాం.

– చంద్రసిద్దార్థ, ఏపీఓ, తాడూరు

లక్ష్యాన్ని పూర్తి చేస్తాం



ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకుంటాం. నర్సరీలలో మొక్కల పెంపకానికి ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టాం. ఉపాధి హామీ పథకంలో మొక్కలు నాటేందుకు వీలుగా ఖాళీ స్థలాల్లో గుంతలు తీస్తున్నాం. నర్సరీల నిర్వాహకులకు సూచనలు ఇస్తున్నాం.

– ఆంజనేయులు, ఎంపీడీఓ, తాడూరు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



జేపీనగర్ తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి



లింగాలలో ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

కల్వకుర్తి టౌన్: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని జేపీనగర్ తండా, తిమ్మరాశిపల్లిలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన నిర్వహించారు. అదేవిధంగా సీకేఆర్ ఫంక్షన్‌హాలులో మున్సిపాలిటీలోని ఇతర వార్డుల, కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండలాలలోని లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్టీఓ శ్రీను, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

లింగాల: మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేందర్, నాయకులు శ్రీనివాసరావు, కొండల్‌రావు, నాగేశ్వర్‌రావు, ఎంపీడీఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట/ఉప్పునుంతల/మన్ననూర్: తిమ్మాజిపేట మండలంలోని అప్పాజిపల్లి, మారేపల్లి, గొరిట, గుమ్మకొండ, లక్ష్మణ్ నాయక్ తండాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రామ్‌రెడ్డి, నాయకులు చిలుక వివేక్‌రెడ్డి, నాయకులు భూమి పూజ చేశారు. ఉప్పునుంతల మండలంలోని అయ్యవారిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు డీసీసీ ప్రధాన కార్యదర్శి జగత్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా మన్ననూర్‌లోని ప్రశాంత్‌నగర్‌లో గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు, గ్రామ కార్యదర్శి సరితలు ముగ్గుపోసి ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు యాదిరెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నీరంజన్, సర్రాం, సైదులు, తిర్పతయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, మల్లేష్, శేఖర్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుల ప్రచారం

తాడూరు: మండల కేంద్రంలోని కూచుకుళ్ల సౌభాగ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరించాలని కోరుతూ కళాశాల అధ్యాపకులు ప్రచారం చేశారు. సోమవారం మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో మెరుగైన ఇంటింటికి వెళ్లారు. శిక్షణ పొందిన అధ్యాపకులు విద్యాబోధన చేస్తారని వివరించారు. అధ్యాపకుడు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో సంబరాలు



పెద్దకొత్తపల్లి: మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి ఇచ్చినందుకు మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమ వారం సంబరాలు నిర్వహించారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో మత్స్యకార్మిక సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్లయ్య, మండల మత్స్యకార్మిక సంఘం అధ్యక్షులు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు రాములు, వెంకటస్వామి, సత్యనారాయణ,రేణయ్య,సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య, తగిలివెంకటస్వామి, బీరయ్య, బాలనారి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

డీఈఓకు సన్మానం

కందనూలు: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నాగర్‌కర్నూల్ జిల్లాను రాష్ట్ర స్థాయిలో 23వ స్థానం నుంచి 13వ స్థానంలో నిలవడంతో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్‌కుమార్‌ను ధర్మ టీచర్స్ యూనిటీ ఆధ్వర్యంలో సోమవారం డీఈఓ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొంగరి జానయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, జిల్లా పరీక్షల నిర్వాహణ అధికారి రాజశేఖర్‌రావు, వెంకటేశ్వర్లశెట్టి, సూపరింటెండెంట్ నాగేంద్ర పాల్గొన్నారు.



కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



పెద్దకొత్తపల్లి మండలం కొత్తపేటలో దరఖాస్తును పరిశీలిస్తున్న ఆర్డీఓ బన్సీలాల్



అమ్రాబాద్‌లో..

సాక్షి, నెట్‌వర్క్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు ఊరూరా కొనసాగుతున్నాయి. సోమవారం పలు గ్రామాల్లో నిర్వహించిన సదస్సులలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. పెద్దకొత్తపల్లిలో మండలంలోని కొత్తపేటలో కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్ హాజరై మాట్లాడారు. భూ సమస్యలను పరిష్కరించేందుకే భూభారతి చట్టం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్తపేటలో 40 దరఖాస్తులు, మరికల్ గ్రామంలో 82 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. వెల్దండ మండలం చెర్కూర్‌లో 40, రాచూర్‌లో 5 దరఖాస్తులను తహసీల్దార్ కార్తీక్ కుమార్ స్వీకరించారు. తిమ్మాజిపేట మండలలోని పోతిరెడ్డిపల్లి, తిమ్మాజిపేట గ్రామాల్లో 45 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ రామకృష్ణయ్య తెలిపారు. ఊర్కొండ మండలంలోని ఊరుకొండపేట, రేవల్లి గ్రామాల్లో తహసీల్దార్ యూసుబ్ అలీ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు హాజరయ్యారు. అమ్రాబాద్‌లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో శైలేంద్ర కుమార్ దరఖాస్తులను స్వీకరించారు.

బాధిత కుటుంబానికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తి రూరల్: అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కృష్ణ గౌడ్‌కు గౌడ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్స్(గోప) సభ్యులు సోమవారం చేయూత అందించారు. జిల్లా గోప అధ్యక్షుడు సంజీవ గౌడ్ ఆధ్వర్యంలో బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.46 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ గౌడ్, సభ్యుడు శివయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్ కల్వకుర్తి గోప డివిజన్ అధ్యక్షుడు నారాయణ గౌడ్, కృష్ణయ్య గౌడ్, టీఎన్జీవో అధ్యక్షుడు సురేష్ గౌడ్, ముఖ్య సలహాదారుడు శేఖర్ గౌడ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

మన్ననూర్‌లో..

మన్ననూర్: స్థానిక అంబేడ్కర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మద్దెల మధు మాతృమూర్తి అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ పిట్టల సురేష్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పంబలి బుచ్చయ్య, ఎంఏ రహీం, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, శంకరయ్య, వెంకటయ్య,గోపాల్, కర్ణయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చారకొండ: మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన అర్కంటి ఎల్లమ్మ ఆదివారం రాత్రి మృతి చెందింది. వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు సమకూర్చిన నగదును గ్రామ యువకుడు సిరాజ్ రూ.10 వేలను బాధిత కుటుంబానికి అందజేశారు.

పంచాయతీ కార్యదర్శుల నిరసన



అచ్చంపేటలో ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

అచ్చంపేట రూరల్: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శుల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీఓ మధుసూదన్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శులు కుమార్, శివ, రమేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ రోజువారి నిర్వహణ కోసం స్వంత డబ్బులను ఖర్చుపెడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 11 నుంచి ఆర్థికపరమైన పనులను నిర్వహించలేమని తేల్చి చెప్పారు. గ్రామపంచాయతీల నిర్వహణలో భాగంగా ట్రాక్టర్ డీజిల్ ఖర్చులకు, తాగునీటి నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, ఇతర పారిశుద్ధ్య నిర్వహణ ఖర్చుల కోసం ప్రతి నెల గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలని కోరారు. కార్యదర్శులు సురేష్, శ్రీకాంత్, దస్‌రాజు, రవూఫ్, వెంకటేష్, ఆంజనేయులు, జగన్, తిరుపతి, భగవాన్, మంజుల, శ్వేత, లహరి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వెల్దండ: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ రేవత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. జూనియర్ కార్యదర్శుల నాలుగు ఏళ్ల విధినిర్వహణ కాలాన్ని సర్వీస్‌గా పరిగణిస్తూ ప్రొటెషన్ డిక్లేర్ చేయాలన్నారు. అంతకుముందు ఖమ్మం జిల్లాలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాణోత్ సోనాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, గిరి, రవీందర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

తెలకపల్లి: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయం ఎంపీఓ వెంకటయ్యకు పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. సామాజిక తనిఖీ బాధ్యతల నుంచి పంచాయతీ కార్యదర్శులను మినహాయించాలని కోరారు. కేవీ భాస్కర్, కాశిం, అమరేందర్, శివ, రేణయ్య, రాజు, అనిత, సరిత, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల కార్యదర్శిని సస్పెండ్ చేయాలి



కొల్లాపూర్: గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణిని సస్పెండ్ చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో కేవీపీఎస్ జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్కైలాబ్ బాబు హాజరై మాట్లాడుతు ఎస్సీ గురుకులాలను రద్దు చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. బలహీన వర్గాల ప్రజలు విద్య, క్రీడలు, ఉద్యోగాల్లో రాణిస్తుంటే చూసి కొందరు ఓర్వలేకపోతున్నారని అన్నారు. దళిత సమాజాన్ని కించపర్చేలా ఐఏఎస్ అధికారిణి అలుగు వర్షిణి చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంతటి కాశన్న, పులిజాల పరశురాముడు, ఉపాధ్యక్షులు హనుమంతు, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివవర్మ, నాయకులు రాజు, అశోక్, స్వాతి, సంజు, సాయి, శివ, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

నేడు వాహనాల వేలం

కొల్లాపూర్: సారా, బెల్లం తరలిస్తూ పట్టుబడ్డ వాహనాలను మంగళవారం పట్టణంలో వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 5 వాహనాలకు వేలం వేస్తామని ఆసక్తి గల వారు మంగళవారం ఉదయం 10 గంటలలోపు రూ.5 వేల డిపాజిట్‌ను కార్యాలయంలో చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

విద్యాశాఖ మంత్రిని నియమించాలి

కొల్లాపూర్: విద్యాశాఖ మంత్రిని నియమించాలని బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు ధార శేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం దారుణమన్నారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరారు. సమావేశంలో పలువురు నాయకులు ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం కేసు నమోదు

తెలకపల్లి: వ్యక్తి అదృశ్యమైన ఘటనలో సోమవారం కేసు నమోదైంది. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జమిస్తాపూర్ చెందిన బోయ వెంకటయ్య ఈ నెల 4న భార్యను తీసుకొస్తానని ఇంటి నుంచి అత్తారింటికి బయలుదేరాడు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో బంధువులు, చుట్టు పక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో సోమవారం అతని భార్య అలివేల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

మంత్రులను కలిసిన నాయకులు

తిమ్మాజిపేట: నూతనంగా మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిని హైదరాబాద్‌లో తిమ్మాజిపేటకు చెందిన యూత్ కాంగ్రెస నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి దానం బాల్‌రాజ్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఇల్లు మంజూరు చేయాలని యువకుడి దీక్ష



చారకొండ: ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన యువకుడు పర్మమోని మహేష్ సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నిరహార దీక్ష చేపట్టాడు. రేకుల నివాసంలో ఉంటున్నామని, తండ్రికి పక్షవాతం వచ్చిందని దీనిని దృష్టిలో ఉంచుకొని ఉన్నాం. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. విషయం తెలుసుకున్న పోలీసులు దీక్షను భగ్నం చేశారు. యువకుడిని స్టేషన్‌కు తరలించి, సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

మాజీ మంత్రి పరామర్శ

తెలకపల్లి: తెలకపల్లికి చెందిన సింగిరెడ్డి వంశస్తురాలు సోదరి కొసిరెడ్డి కౌసల్యమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

బీజేపీ నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

మన్ననూర్: పార్టీ బలోపేతానికి మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు అన్నారు. సోమవారం అమ్రాబాద్ మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం ఎదుట పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా, రాష్ట్ర నాయకుల సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గోలి శివ, ఉపాధ్యక్షుడిగా మహేష్ యాదవ్, సతీష్ కుమార్ గౌడ్, కార్యదర్శులుగా జబ్బు కృష్ణ యాదవ్, సాయి, డీజే రాజులను ఎన్నుకున్నారు. అనంతరం నియామక పత్రాలను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు నోముల చంద్రయ్య గౌడ్ నాయకులు వాల్యా నాయక్, వెంకటేశ్, రాజు, పరమేష్, నాగరాజు, అంజి, శంకర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య



వెల్దండ మండలం రాచూర్‌తండాలో ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

తెలకపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యా బోధన ఉంటుందని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం బడిబాట భాగంగా గౌరారంలో ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి బడీడు పిల్లలను గుర్తించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాలు, దుస్తులు, నోటు పుస్తకాలు, భోజనం ఉచితంగా అందుతుందని వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రభావతమ్మ, అరుణమ్మ, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, గోవిందమ్మ ఉపాధ్యాయులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బడిబాట

వెల్దండ: మండలంలోని రాచూర్‌తండాలో బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. జీహెచ్ఎం రవీందర్, ఉపాధ్యాయులు అమర్‌సింగ్, కమలేకర్, నాగేశ్వర్‌రావు, చంద్రశేఖర్, పవన్‌కుమార్ ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

లింగాల: బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఎంఈఓ బషీర్ అహ్మద్ తల్లిదండ్రులను కోరారు. మండలంలోని అప్పాయపల్లిలో బడిబాటలో ఆయన పాల్గొన్నారు. హెచ్ఎం అరవింద్, ఉపాధ్యాయులు భగవంతు, అనిల్, మహేష్, అంబనారాయణ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ఉప్పునుంతల: మండలంలోని వెల్టూరు, ఉప్పునుంతల తదితర గ్రామాల్లో బడిబాటలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ప్రైవేట్‌కు పంపిస్తే డబ్బులు వృథా

మన్ననూర్: ప్రైవేట్ బడికి పంపించి డబ్బులను వృథా చేసుకోవద్దని అమ్రాబాద్ ఎంఈఓ బాలకిషన్ సూచించారు. అమ్రాబాద్ మండల కేంద్రంతో పాటు వంగురోనిపల్లి, మాధవానిపల్లి గ్రామాల్లో ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. 13 మంది విద్యార్థులను అమ్రాబాద్‌లోని ప్రాథమిక, జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చేర్పించారు. విశ్రాంత ఉద్యోగి పరశురాములు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ: మండలంలోని ఊర్కొండ పేటలో బడిబాట నిర్వహించారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం హబీబున్నీసా బేగం, ఉపాధ్యాయులు జగన్, కన్నజీ పాల్గొన్నారు